




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఉప్పల్‌లో ఫుట్‌బాల్ పండుగ

## లియోనెల్ మెస్సీ ఆటను వీక్షించేందుకు భాగ్యనగరం ఉత్సాహం

## సీఎం రేవంత్‌తో కలిసి 20 నిమిషాల ప్రత్యేక మ్యాచ్

## హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ భవిష్యత్తుకు నాంది కావనున్న ఈవెంట్





హైదరాబాద్: ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న క్షణం నేడు నిజమవుతోంది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆటను ప్రత్యక్షంగా వీక్షించే అరుదైన అవకాశం భాగ్యనగరానికి దక్కింది. శనివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ప్రత్యేక మ్యాచ్‌కు నగరం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. అభిమానుల కేరింతలు, ఉత్సాహభరిత నినాదాలు, ఫుట్‌బాల్ జెర్సీలతో రోడ్లన్నీ సందడిగా మారాయి. ఈ మ్యాచ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మెస్సీతో కలిసి సుమారు 20 నిమిషాల పాటు మైదానంలో ఆడనుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్‌లో క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్, హాకీ వంటి క్రీడలకు విస్తృత ఆదరణ ఉన్నప్పటికీ, ఫుట్‌బాల్‌కు అంతగా పెద్ద స్థానం లభించలేదు. అయితే మెస్సీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాడు నగరానికి రావడం, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఈ మ్యాచ్ హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ భవిష్యత్తుకు మలుపుతిప్పే ఘట్టంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఈవెంట్ తర్వాత పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో ఫుట్‌బాల్ క్లబ్‌లు, శిక్షణ కార్యక్రమాల పట్ల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉందని క్రీడాభిమానులు


(మిగతా 2వ పేజీలో)




# మురికికాల్వలో బ్యాలెట్ పేపర్లు

## చిన్నకాపర్తిలో కలకలం

### బీఆర్ఎస్ అభ్యర్థి గుర్తుతో బ్యాలెట్లు లభ్యమవడంతో రిగ్గింగ్ ఆరోపణలు

### పోలింగ్ కేంద్రం సమీపంలో ఘటన.. బీఆర్ఎస్ నేతల ఆందోళన

### స్టేజ్2 రిటర్నింగ్ అధికారిపై వేటు.. ఆర్డీఓతో విచారణకు ఆదేశాలు

చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు మురికికాల్వలో బయటపడటం తీవ్ర కలకలం రేపింది. పోలింగ్ కేంద్రానికి సమీపంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న మురికికాల్వలో బ్యాలెట్ పేపర్లు కనిపించడంతో స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ బ్యాలెట్ పేపర్లపై బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థి


(మిగతా 2వ పేజీలో)








# సంస్థాన్ లో ఉప్పల విజయలక్ష్మి గెలుపునకు ముమ్మరంగా ప్రచారం





## ప్రతి వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం

## ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా-- సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో సర్పంచ్ అభ్యర్థులు ఫోటోగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు, 14 వార్డుల్లో ఇన్చార్జిలను నియమించి ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రచారంలో ప్రధానంగా గత 7 సంవత్సరాలుగా గ్రామానికి సేవ చేస్తున్న ఉప్పల లింగస్వామి సేవలను ప్రజలకు గుర్తు చేస్తున్నారు, సర్పంచ్ గా గెలిచి, గ్రామానికి చేసే అభివృద్ధి చేసే విషయాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియపరుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు, ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి గెలుపు కోసం గుత్త ప్రేమ చందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్, సాయి నేత, ఉప్పల నాగరాజు, గుడిగంటి రాజు, 4.వ వార్డు మెంబర్ సురపల్లి వెంకటేష్, దూసరి వెంకటేష్ గౌడ్ స్వామి, సిపిఐ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు నిత్య ప్రచారంలో పాల్గొని ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గెలుపుకు గెలుపుకు కృషి చేస్తున్నారు





## సంస్థాన్ స్థానిక సర్పంచ్ ఎన్నికలవేళ..

**కలసిన పూర్వ మిత్రుల కలయిక. !**

**కుల మతాలకతీతంగా గ్రామానికి సేవ చేసే వారికే ఓటు వేద్దాం.!**

**మిత్రుల నోట ఇదే మాట.!**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో గ్రామ చౌరస్తాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసిన వేళ.! విద్యార్థి దశలో ఉన్న విషయాలను మాట్లాడుకుంటూ.. నేటి రాజకీయాలపై కూడా పలు విషయాలను మాట్లాడుకోవడం జరిగింది, గ్రామపంచాయతీ ఎన్నికలకు రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా గ్రామానికి సేవ చేసే వారికి ఓటు వేయాలని మిత్రులు మాట్లాడుకోవడం జరిగింది. మాతోపాటే గ్రామ ప్రజలు కూడా గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికి ప్రజలకు సేవ చేసే వాడికే ఓటు వేయాలని తెలిపారు





## కాలభైరవ క్షేత్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బద్దం ధనుంజయ్ గౌడ్

### బద్దం ధనుంజయ్ గౌడ్‌ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధిఉప్పల్ భాగాయత్ లో ఉన్న కాలభైరవ ఆలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఆలయానికి హైదరాబాద్ నగరం లోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని వారికి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని పలువురు నాయకులు తెలిపారు పూజ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పరిసరాలను పరిశీలించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఘనంగా సన్మానించి కాలభైరవ చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయానికి హైదరాబాద్ నగరం లోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని వారికి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని పలువురు నాయకులు తెలిపారు

# మృత్యులోయ

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో మృత్యులోకానికి చేరుకున్నారు. నిన్నటివరకూ తమతో ప్రయాణించిన వారు.. ఇప్పుడు విగతజీవులుగా మారిపోయారని తెలిసి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిత్తూరులో మొదలైన ప్రయాణం.. చింతూరు సమీపంలో శాశ్వతంగా ఆగిపోయింది. తులసిపాక ఘాట్ రోడ్డులో బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో 9 మంది మృతి చెందగా.. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెబుతున్నారు. గాయపడిన వారికి చింతూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించారు. సాయంత్రం మృతదేహాలను, తీవ్రంగా గాయపడిన నలుగురు క్షతగాత్రులను అంబులెన్సులలో చిత్తూరు పంపించారు. మిగతా క్షతగాత్రులను మినీ బస్సుల్లో వారి స్వగ్రామాలకు పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు%-%మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో తులసిపాకలోని రాజుగారి మెట్ట వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బస్సు అరకు నుంచి భద్రాచలం వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదం సంభవించింది. మొత్తం 37 మంది ప్రయాణిస్తున్న బస్సులో 32 మంది తీర్థయాత్రలకు వచ్చిన వారు కాగా.. ఒకరు ఆర్గనైజర్, ఇద్దరు వంట మనుషులు ఉన్నారు. ఇద్దరు డ్రైవర్లు కలిపి మొత్తం 37 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఇందులో డ్రైవింగ్ చేస్తున్న మొదటి డ్రైవర్‌కు గాయాలు కాగా.. పక్కనే ఉన్న మరో డ్రైవర్‌కు చేయి విరిగింది. వీరిలో 9 మంది మృతి చెందారు. 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ఆరుగురు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. మృతులంతా చిత్తూరు జిల్లా వారే. ఘటనా స్థలంలో 3 అంబులెన్స్‌లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన 22 మందికి చింతూరు ఆస్పత్రిలో చికిత్స అందించారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు గాయం



కావడంతో.. మొదట్లో భద్రాచలం ఆస్పత్రికి తరలిద్దామనుకున్నారు. అయితే, ఇబ్బందేమీ లేదని తేలడంతో చింతూరు ఆస్పత్రిలోనే చికిత్స అందించారు. చిత్తూరు నగర చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 32 మంది పుణ్యక్షేత్రాల దర్శనం కోసం టూర్ వేసుకునున్నారు. వీరిలో 20 మంది మహిళలున్నారు. ఈ నెల 6న మిట్టూరులోని విఘ్నేశ్వర ట్రావెల్స్‌కు చెందిన ఏపీ 39 యూఎం 6543 నంబర్ బస్సులో బయలుదేరారు. మురకం బట్టుకు చెందిన రామ్మూర్తి అనే ప్రైవేట్ ఏజెంట్ ద్వారా బస్ బుక్ చేసుకున్నారు. తొలుత కోటప్పకొండ, అమరావతి, మంగళగిరి, విజయవాడ కనకదుర్గమ్మ, ద్వారకాతిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది, ద్రాక్షారామం, పెనుగొండ, సామర్లకోట, పిఠాపురం, కోటిపల్లి, అన్నవరం, అరసవల్లి, శ్రీకూర్మం చూసుకొని గురువారం విశాఖ చేరుకున్నారు. ఇక్కడ సింహాచలం దర్శనం పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా అరకు లోయకు వెళ్లారు. అక్కడ నుంచి గురువారం సాయంత్రం 5 గంటలకు అరకు నుంచి భద్రాచలం వెళుతున్న క్రమంలో దుర్ఘటన జరిగింది. కాగా, హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఘటనాస్థలాన్ని, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను పరిశీలించారు. క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం తరఫున రూ 2 లక్షలు పరిహారంగా ఇవ్వనున్నట్లు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. తీవ్రగాయాలైన వారికి రూ.2 లక్షలు, సాధారణ గాయాలైన వారికి రూ. 50 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

## నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ

హైదరాబాద్: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శని వారం హైదరాబాద్‌కి వస్తున్నారు. ఉప్పల్ స్టేడియం వేదికగా మెస్సీ వర్సెస్ రేవంత్ టీంల ఫుట్‌బాల్ మ్యాచ్ చూసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు రాహుల్ రానున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ ప్రకారం రాత్రి ఆయన ఢిల్లీ తిరిగి వెళ్లనున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 2:15 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయ ల్దేరనున్న రాహుల్ గాంధీ సాయంత్రం 4:15 గంటలకు శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి సాయంత్రం 5 గంటలకు ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్తారు. అక్కడ రెండు గంటల పాటు విశ్రాంతి తీసుకోనున్న రాహుల్ గాంధీ రాత్రి 7:15 గంటలకు బయల్దేరి 7:55 నిమిషాలకు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంకు చేరుకుంటారు. మెస్సీ టీంతో రేవంత్ టీం ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షిస్తారు. ఆ తర్వాత రాత్రి 9:15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి బయల్దేరుతారు. 10:30 గంటలకు ఎయిరిండియా విమానంలో ఢిల్లీ వెళ్తారు.

## ఒకేరోజు 4 కంపెనీలకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఒకేరోజు నాలుగు ప్రముఖ ఐటీ సంస్థల ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కంపెనీల ద్వారా నగరంలోకి రూ. 282.60 కోట్ల పెట్టుబడులు రానుండగా, సుమారు 4,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. మంత్రి లోకేశ్ భూమిపూజ చేసిన సంస్థల వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి సమీపంలోని కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ రూ.140 కోట్ల పెట్టుబడితో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుండగా, దీని ద్వారా అత్యధికంగా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మధురవాడ ఐటీ హిల్-2లో టెక్ తమ్మిన సంస్థ రూ. 62 కోట్లతో ఏర్పాటు చేస్తున్న యూనిట్ ద్వారా 500 మందికి, నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ. 50.60 కోట్ల పెట్టుబడితో 567 మందికి ఉపాధి కల్పించనున్నాయి.

# ఘనంగా ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చిన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసిన సతీష్ గౌడ్**

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్ లను కలిసి ఆశీర్వాదం తీసుకున్న సతీష్ గౌడ్**



ఎల్బీనగర్ 12, డిసెంబర్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బి.ఎన్.రెడ్డి నగర్ లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న చైర్మన్ సతీష్ కుమార్ గౌడ్ ను వేద పండితులు ఆశీర్వదించారు. దేవాలయ కమిటీ సభ్యులు సతీష్ గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సతీష్ గౌడ్ శివ గురుస్వామి శిష్యులు బాణాసంచా కాల్చి,భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ జనసందోహం తరలిరావడంతో ఆయన నివాస పరిసర ప్రాంతమంతా కోలాహాలంగా మారింది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ సభ్యులు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు వినతి**

**సమస్యలను వెంటనే పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్**



మేడ్చల్, వార్త మిర్రర్, డిసెంబర్ 12: మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా,టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రఫీ ఉద్దీన్ ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మారబోయిన సత్యనారాయణ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి లోని మసీద్ బండ గ్రామం నాటి ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టు గా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు సత్యనారాయణ పరమపదించి నేటి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి వర్ధంతి రోజు తనయులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వారి ఆశయ సాధనకు ద్వితీయ కుమారుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలు విదితమే. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోదరుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎం. భిక్షపతి యాదవ్ తో పాటు వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులు హాజరై నివాళులు ఘనంగా అర్పించారు. అనంతరం స్కూలు విద్యార్థులకు, జి హెచ్ ఎం సి కార్మికులకు , ప్రజలకీ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడుతూ సత్యనారాయణ సేవా సమితి పేరున తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. సత్యనారాయణ భౌతికంగా మనకు దూరమైన ప్రజలలో సత్తన్నగా కుమారుడిగా ఆయన ఆశయ సాధనకు అంకిత భావం తో కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే (రవి) రఘు భారీ మెజారిటీతో విజయం ఖాయం

**కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రెటరీ మహమ్మద్ జానీ.**



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12,( వార్త మిర్రర్): నారాయణపురం మండలం జనగాం గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం జనగాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహమ్మద్ జానీ హాజరై ఆయన మాట్లాడుతూ 17 న జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో డిఎస్పి పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవి భారీ మెజార్టీ తో విజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవిని గ్రామంలోని ఓటర్లందరూ ఓటు వేసి గెలిపించుకుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మన జనగాం గ్రామానికి తీసుకొచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.12 సంవత్సరాల క్రితం లోడే రవి సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు కావాల్సిన నిధులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించి దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మన గ్రామానికి తీసుకొచ్చిన ఘనత లోడే రఘుది అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన గ్రామానికి సిసి రోడ్లు, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ,హాల్ ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ సంక్షేమ సంఘం భవన్, పల్లె దవఖాన, జనగాం గ్రామంలో దాదాపు 35 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఎల్ఓసిలు ఇప్పించి వారి హృదయాలలో నిలిచిన లోడే రవికి రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో తనకు కేటాయించిన సిరియల్ నెంబర్ 5 లేడీ పర్సు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య,వెన్రెడ్డి జైపాల్ రెడ్డి,మంచాల రవీందర్,నర్ర భాస్కర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 12జగిత్యాల పట్టణ%శీ% చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం అనఘాష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు గీత, రాణి, అవంతిక, నీరజ, అర్చన, లావణ్య, సునీత, సన్నిహిత, రోజ రాణి, నిక, విజయ లక్ష్మి, రుచిత, శ్రీశైల, పెద్ది వాణి, శ్రీనిజ, హర్షిని, ప్రసన్న, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



# విస్డం స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఆంగ్లము, గణిత ఆకృతులు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్ర విషయాలలో నుండి 50 రకముల నమూనాలు, వివిధ రకాల చార్టులు తయారుచేసి వాటిని వీక్షకులకు పోషకులకు వివరించారు. దాదాపు 500 మంది పోషకులు పాల్గొని పిల్లలు తయారుచేసిన ప్రాజెక్టులను వివరిస్తున్న తీరును చూసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఆరు మాసములలో నేర్చుకున్న వివిధ సబ్జెక్టులలోని ప్రధాన అంశాలను ప్రాక్టికల్ గా ప్రాజెక్టు రూపంలో తయారుచేసి ఇలాంటి కాన్ఫరెన్స్ కార్యక్రమాల్లో భయం లేకుండా వివరించడం ద్వారా విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుంచుకోగలుగుతారన్నారు. బట్టి విధానానికి స్వస్తి పలకడానికి ఇలాంటి ప్రయోగాత్మక కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మన పార్టీ సత్తాను చాటాలి

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



మిర్యాలగూడ , డిసెంబర్ 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ మండలం లోని కాల్వపల్లితండా, జంకుతండా, దొండ ^వారి గూడెం, వెంకటాద్రిపాలెం, ఉట్లపల్లి గ్రామాలతో పాటు దామరచర్ల మండలంలో గల రాళ్లవాగుతండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరఫున మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థులు వరసగా.. కాల్వపల్లి తండా - బాదావత్ వనిత ప్రతాప్, జంకు తండా - ధనావత్ పోలి, రాళ్ళవాగు తండాబి ధీరావత్ రవి నాయక్, వెంకటాద్రిపాలెం - ఆకుమర్తి నాగమణి వెంకన్న, ఉట్లపల్లి - కొనకంచి శేఖర్ రావు, దొండవారిగూడెం - అలకాని రమణ ప్రచార కార్యక్రమంలో ఆకుమర్తి వెంకన్న, పాశం నరసింహారెడ్డి, అలకాని రమణ, బారెడ్డి అశోక్ రెడ్డి, మాలవత్ రవీందర్ నాయక్, జెట్టి లింగయ్య, ధరావత్ బిక్ష నాయక్, సూర్య నాయక్, నరేష్, చిన్నం రమేష్ బాబు, జట్టి లింగయ్య, చెన్నబోయిన వీరయ్య, తలకొప్పుల సైదులు, పున్నానాయక్, రవి నాయక్, పొట్ల వెంకటేశ్వరరావు, అంజయ్య, యాదగిరి, తలకోల అశోక్ రెడ్డి, మాతంగి రవి, నాగమణి, బచ్చలపురి శ్రీను, మాతంగి అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులున్నారు.



# వరంగల్ మహిళా న్యాయవాది యామినిపై దాడికి నిరసనగా విధులను బహిష్కరించి నిరసన

మిర్యాలగూడ , డిసెంబర్ 12:- (వార్త మిర్రర్) వరంగల్ మహిళా న్యాయవాది యామినిపై జరిగిన అమానుష దాడిని, నిరసిస్తూ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి, బాధ్యులను తక్షణమే శిక్షించాలని, బార్ అసోసియేషన్, న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ప్రథమ, ద్వితీయ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల విధులను శుక్రవారం బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చర్య న్యాయవృత్తి, ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించి బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బార్ కౌన్సెల్ చైర్మన్, సభ్యులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధిత న్యాయవాదికి మద్దతుగా విదులను బహిష్కరించారు. ఎగ్జిక్యూటివ్ బాడీ ఏకగ్రీవంగా తీర్మానించినందున మిర్యాలగూడ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు లింగంపల్లి అంజయ్య, కంభం శ్రీనివాస్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్, ఎస్ఆర్కె ప్రభాకర్, రెడ్డిపల్లి సైదులు, ఓలేటి రాము, కళ్యాణ్ బాబు, రాయారపు భాస్కర్, గంగాభవాని, బీవీ రమణ, పవన్ కుమార్, ఎండి ఇబ్రహీం, మాలి ఉమాశంకర్ రెడ్డి, బాణాల ఉమాశంకర్, జంగిలి ఎల్లయ్య, భూక్య రమేష్, కుమార్ రెడ్డి, మొదల మల్లేష్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, కరణం లింగయ్య, మక్తాల రాములు పాల్గొన్నారు



# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ కు చెందిన మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , లీలా ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, తన్నీరు శ్రీరామ్, స్టీఫెన్, హనుమంతు, రాము, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, కేశవ్, జోష్ బాబు లు మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించారు.



# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత... ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు ప్రవచన నిధి సనాతన ధర్మ సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే నిర్వహించబడుతున్న మహాభారత ప్రవచన మహా యజ్ఞం కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శ్రీ ఎల్. రమణ తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.... మహాభారతంలోని ధార్మిక తాత్విక రహస్యాలను తెలియజేసే అద్భుత ప్రవచన కార్యక్రమాన్ని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పండితులు శ్రీ బచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే జగిత్యాల పట్టణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. మహాభారత ప్రవచనాల ద్వారా నేటి జీవితానికి అవసరమైన అనేక సందేశాలను జీవిత సత్యాలు జీవి మనుగడకు సంబంధించిన విషయాలను తెలియజేస్తాయి.తింటే గారలే తినాలి..వింటే భారతమే వినాలి" అన్న ఆర్యోక్తిని అనుసరించి భగవదనుగ్రహం ధర్మనురక్తి గల ప్రతి ఒక్కరూ ఈ ప్రవచనాలు విని తరించాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ సూర్యం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకు బత్తిని శ్రీనివాస్, దూరిశెట్టి మమత, సింగం పద్మ, మామిడాల కవిత, జగదాలయ ఆధ్యాత్మిక బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పులికంటి సుధాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**మీ అమూల్యమైన ఓటును హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై వేసి సుధాకర్ ను గెలిపించండి**

**నేరేడు గోమ్ము సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్**

నేరేడు గోమ్ము డిసెంబర్ 12 వార్త మిర్రర్ :నేరేడు గోమ్ము మండల కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శు క్రవారం నాడు నేరేడు గోమ్ము మండల కేంద్రంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే బాలు నాయక్ బ్రహ్మరథం పట్టారు. అనంతరం నేరేడు గోమ్ము గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పులి కంటి సుధాకర్ ను గెలిపించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులికంటి సుధాకర్ గుర్తు హ్యాండ్ బ్యాగ్ పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అంతేకాకుండా మండల కేంద్రాన్ని ఆధునిక వసతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి అవసరమైన ఆయా ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే నిర్మాణం చేపడతామని గ్రామానికి అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో తెస్తానని వారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం రైతు భరోసా రైతుబంధు



ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరుతాయని ప్రతి ఒక్క పేదవాని ఇంటికి ఇలాంటి కార్యక్రమాలు ముందు కొనసాగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కామల వెంకటయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,మాజీ పాపా నాయక్,మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్,మాజీ అన్నపు రెడ్డి వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడుముక్కామల శ్రీనుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టి ఎస్ ఎల్ ఎస్ ఏ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ పై అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 : తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ (టి ఎస్ ఎల్ ఎస్ ఏ) లీగల్ లిట్రసి ఆక్టివిటీ, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ పై రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో మెడికల్ సూపరిండెంట్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని పేషంట్లకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్నెస్ సెంటర్, ఫ్రీ డయాలిసిస్, ఉచిత మందులు ఉచిత పరీక్షలు, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సంబంధిత సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. పేషెంట్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జైపాల్ రెడ్డి గైనకాలజిస్ట్ డాక్టర్ రజిత, డాక్టర్ అనిల్ కుమార్, ఆరోగ్య మిత్ర ఆంజనేయులు, డీఈవో పవన్ కుమార్, ఎల్ టి మోహన్ కృష్ణ, హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వికటించి 44 మంది విద్యార్థులకు అస్వస్థత.....

**మధ్యాహ్న భోజనం చేసిన గంట తర్వాత కడుపు నొప్పితో బాధపడ్డ విద్యార్థులు....**



మాదాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చందానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజనం వికటించి సుమారు 44మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.పాఠశాలలో మొత్తం 107 మంది విద్యార్థులు ఉండగా అందులో 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థుల తలిదండ్రులు పిల్లలు ఇంకా ఇంటికి రాకపోవడంతో సాయంత్రం 5 గంటల సమయంలో పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులను అడుగగా వారికి ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానాకు తరలించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఇంత జరిగినా కనీసం సమాచారం ఇవ్వలేనందున ఉపాధ్యాయులపై మండిపడ్డారు. ఇదిలా ఉండగా మద్యాహ్న భోజనం సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుమిత్రకు ఎలక్షన్ డ్యూటీ ఉండటంతో పాఠశాలకు రాలేకపోవడంతో తోటి ఉపాధ్యాయుల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు లేకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందిచలేకపోయామని ఎంఈఓ వెంకయ్య అన్నారు. విద్యార్థులను వెంటనే దవాఖానాకు తరలించడంతో ఎవరికి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. పలువురి విద్యార్థులకు మద్యాహ్న భోజనం గురించి వివరాలు అడుగగా పాయసం తిన్నప్పటి నుండి వాంతులు, కడుపు నొప్పి అయిందని, పాయసంలోనే ఏదైనా కలిసిందేమోనని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మధ్యాహ్న భోజనం తిన్న కొద్దిసేపటికే విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. అస్వస్థతకు గురైన 44 విద్యార్థుల్లో 6 ఆరుగురి పరిస్థితి కాస్త విషమంగా ఉండడంతో, వారిని వెంటనే నానక్ రామ్ గూడలోని రెయిన్ బో ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మిగతా విద్యార్థులను కొండాపూర్ లో నీ డిస్ట్రిక్ట్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. భోజనం



వికటించడం వల్లే పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని వైద్యులు నిర్ధారించారు.

**రాష్ట్ర ఆహార కమిషన్ ఆగ్రహం తర్వాత కూడా మార్పు లేదు**

మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఇంతటి తీవ్రమైన ఘటన జరగడం ఇది తొలిసారి కాదు. ఇటీవలే రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమలాదేవి ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా వంటకాల నాణ్యత చూసి ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."అన్నం ఉడకలేదు, కూరలు ఇలాగే వండుతారా? ఇదే వంటలను మీ పిల్లలకు పెడతారా?" అంటూ ఆమె మధ్యాహ్న భోజన ఏజెన్సీపై తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు హెచ్చరించిన తర్వాత కూడా ఏజెన్సీ తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం, తాజాగా శుక్రవారం నాడు ఆహారం వికటించి పిల్లలు అస్వస్థతకు గురికావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నరేష్ మృతి చాలా బాధాకరం

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 12 ( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వీరమల్ల జంగయ్య కుమారుడు నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చాలా బాధాకరం. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామిఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొన్రెడ్డి నర్సింహా, మారగోని, శంకర్, రాపర్తి ప్రదీప్ తదితరులు పాలుగోన్నారు.

# వైజాగ్ కాలనీ సర్పంచ్ అభ్యర్థి చేపల గోవిందమ్మ బంగారి

**మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి**

**వైజాగ్ కాలనీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్**



నేరేడు గోమ్ము డిసెంబర్ 12 వార్త మిర్రర్ ::::::వైజాగ్ కాలనీ గ్రామ సర్పంచ్ గా చేపల గోవిందమ్మ బంగారి ను గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరేడు గోమ్ము మండలం వైజాగ్ కాలనీ లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ వైజాగ్ కాలనీ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేపల గోవిందమ్మ బంగారి లను కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల కోసం ప్రతిక్షణం ప్రజలకు



అందుబాటులో ఉండే సర్పంచ్ అభ్యర్థి గోవిందమ్మ బంగారీ అని వారన్నారు. గ్రామ సర్పంచిగా వారికి అవకాశం కల్పిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ చేస్తానని గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఏ విధంగా పనిచేస్తానని వారు తెలిపారు. ముఖ్యంగా వైజాగ్ కాలనీ పర్యాటక ప్రాంతం అయినప్పటికీ దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి అధునాతన వసతులు ప్రభుత్వం ఇటీవలే వైజాగ్ కాలనీ ఈకో టూరిజం పార్కుగా ఏర్పాటు చేయాలని సంకేతాలు ఇచ్చినప్పటికీ ఎలక్షన్ నియామ వాళ్ళని దృష్టిలో ఉంచుకొని ఆ కార్యక్రమాలు ఎలక్షన్ తర్వాత ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోవు రోజులలో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి బోర్డు నడిపే వారికి బోర్డ్ పాయింట్, చేపల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ ముక్క మాల వెంకటయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాపా నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యార్థులకు పై చదువులపై అవగాహన సదస్సు

ఎల్బీనగర్ 12

డిసెంబర్ వనస్థలిపురం సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కోర్సుల పట్ల అవగాహన కల్పించడానికి సదస్సు నిర్వహించారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎలాంటి కోర్సులు తీసుకోవాలన్న విషయాల పట్ల పలు జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు తమ యొక్క సలహాలు సూచనలు రూపంలో చక్కటి సందేశాన్ని అందజేశారు. భవిష్యత్తులో తమ యొక్క ఉత్తమ స్థాయికి ఎదగడానికి విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా తమ భవిష్యత్తుకు అనుగుణంగా కోర్సులను ఎన్నుకోవాలని వారు సూచించారు. ఈ ప్రోగ్రాం లో సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ ఇంద్రారెడ్డి, ప్రిన్సిపల్ నాగలక్ష్మి, డైరెక్టర్ నాగార్జున విద్యార్థుల తల్లిదండ్రులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరాల కోసం జూనియర్ కళాశాలలకు చెందిన ఆధ్యాపకుల చేత ఇలాంటి చక్కటి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే కార్యక్రమాలను తమ విద్యార్థుల కోసం నిర్వహించిన సిద్ధార్థ పాఠశాలల యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దస్రు నాయక్ గెలిపించండి

**కొత్తపల్లి గ్రామాన్ని ఆదర్శమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా**

**:మీ అమూల్యమైన ఓటును రింగు గుర్తుపై వేసి గెలిపించండి**

**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్**

నేరేడు గోమ్ము డిసెంబర్ 12 వార్త మిర్రర్

కొత్తపల్లి గ్రామాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు నేరేడు గోమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దస్రు నాయక్ ను మీ అమూల్యమైన ఓటు ను రింగు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండాలని గత పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా పాలనలో ప్రజల సుభిక్షం కోసం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పేదవాడికి సన్న బియ్యం అర్హులైన వారికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు రైతుబంధు రైతు బీమా ప్రభుత్వపరమైన కార్యక్రమాలను ప్రజా శ్రేయస్సు కోసమే ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని వారు హామీ ఇచ్చారు. కొత్తపల్లి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తినీ మీ ఆశీస్సులు మీ మద్దతు మంచి మార్పు తీసుకురావడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులు, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటును రింగ్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని వారు




కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కామాల వెంకటయ్య మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాపా నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తా:**

# ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనురాధ లక్ష్మణ్



వార్త మిర్రర్ డిసెంబర్ 12 శంకర్‌పల్లి: (మునిగాల వెంకటేశం):ఒక్క అవకాశం ఇవ్వండి. గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనురాధ లక్ష్మణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటర్లను కోరారు. ప్రతి ఆడపడుచుకు పెళ్లి కానుకగా పసుపు, కుంకుమ ఆర్థిక సహాయం చేస్తానన్నారు. గ్రామ గేటు నుండి మేడిపల్లి గేట్ వరకు ప్రతి వీధికి సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. ప్రజల సౌకర్యాల మేరకు నాలుగు జెట్ పంపులు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. రేషన్ పింఛన్ పై ప్రత్యేక దృష్టి చూపిస్తానన్నారు. పొద్దుటూరు నుండి లింగంపల్లి, హైటెక్ సిటీ వరకు చిలుకూరు బాలాజీ టెంపుల్ నుండి ప్రొద్దుటూరు వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు.గ్రామీణ బ్యాంకు, మీసేవ, ఏటీఎం ఏర్పాటు చేస్తానన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి వంద గజాల స్థలం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకై ఒక డాక్టర్ ను ఏర్పాటు చేస్తానని, ఆరు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. క్రీడాస్థలం ఏర్పాటు, క్రీడలను ప్రోత్సహించే విధంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ కిట్లను అందిస్తానని, ప్రతి సంక్రాంతికి టోర్నమెంటులు నిర్వహిస్తానని చెప్పారు. యువతను ప్రోత్సహించే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కంప్యూటర్, కుట్టుమిషన్ లను ఏర్పాటు చేస్తానని, గ్రామం నుండి పదవ తరగతి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల రవాణా అవసరాలకు బస్సు సౌకర్యం కలిపిస్తానని, దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రతి పండగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తానని సర్పంచ్ అభ్యర్థి మందుమూల అనురాధ లక్ష్మణ్ తెలియజేశారు.

## పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్థన చేసిన సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 12( వార్త మిర్రర్):నారాయణపురం గ్రామంలోని పెద్ద మసీద్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 17 /12 /2025 బుధవారం రోజున జరగబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని మంచికి చెడుకు ముందుంటున్నానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి క్రమ సంఖ్యఉంగరం గుర్తుపైఓటు వేసి గెలిపించాలని ముస్లిం సోదరులను ఓటు అభ్యర్థించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రీజోనెన్స్ విద్యాసంస్థ అక్రమంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ పై ఫిర్యాదు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 12... విద్యాశాఖ కార్యదర్శి నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్పోరేట్ స్కూల్ రీజోనెన్స్ విద్యాసంస్థ అక్రమంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ పై ఫిర్యాదు చేయడం జరిగింది విద్యాశాఖ విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ పుల్లారావు తో మాట్లాడిన బంజారా జన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చర్చలు జరిపి కార్పొరేట్ విద్యా వ్యవస్థ చేస్తున్న దుర్మార్గాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల హక్కుల్ని తల్లిదండ్రుల ఆశల్ని కాపాడాలని రాష్ట్ర కమిటీ కోరినట్లు తెలిపారు. భవిష్యత్ తరాలు ఉన్నతంగా ఉండాలంటే రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచాల్సిన బాధ్యత విద్యాశాఖ పై ఉందని బంజారా జన సమితిరాష్ట్ర అధ్యక్షులు కె.గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈనెల 14న నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను రద్దుచేసి రిజొనెన్స్ స్కూల్స్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు. దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే రాష్ట్రం అన్ని విభాగాల్లో అగ్రగామిగా ఉంటుందని అన్నారు. పై ప్రభుత్వం స్పందించకుంటేతోటి సహచర సంఘాలతోని "ఐక్య కార్యాచరణ సమితి"గా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు,రమేష్,రవి నాయక్, తిరుపతి నాయక్ రాజు నాయక్, గణేష్ నాయక్ , హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్థన చేసిన సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 12( వార్త మిర్రర్):నారాయణపురం గ్రామంలోని పెద్ద మసీద్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 17 /12 /2025 బుధవారం రోజున జరగబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని మంచికి చెడుకు ముందుంటున్నానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి క్రమ సంఖ్యఉంగరం గుర్తుపైఓటు వేసి గెలిపించాలని ముస్లిం సోదరులను ఓటు అభ్యర్థించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## లాలాపేట్ లో ఘనంగా వార్డు మెంబర్ నేతికార్ మహేష్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 12.. తార్నాక డివిజన్ వార్డు మెంబర్ నేతి కారు మహేష్ జన్మదిన వేడుకలు లాలాపేట్ లో ఘనంగా నాయకులు, కార్యకర్తల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ వైష్ణవ్, పరమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## 24గంటలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాబి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి ఎలుకరాజు

యాదగిరి వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది డిసెంబర్ 12 చౌటుప్పల్ మండలం చిన్న కొండూర్ గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి ఎలుక రాజు యాదగిరి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. తనంతరంసర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ 365 రోజులు నేను గ్రామం లోనే ఉంటానని, సేవా చేయాలనే తప్ప ఎటువంటి ఆశ నాకు లేదని చిన్నకొండూర్ ప్రజలు ఎల్లపుడు తనతో ఉంటారని తనకి రెండు పర్యాలు తనను సర్పంచ్ గా, ఎంపీటీసీ గా గెలిపించారాని, తాను ఎప్పుడు గ్రామం లోనే ఉంటే నిత్యం ప్రజల తో మమైకం తిరుగుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి లో పాలు పంచుకొంటున్నను అని గ్రామం లోని ప్రతి ఒకరి తో సానిహిత్యం గా ఉంటాను అని గ్రామ ప్రజలు మరో సారి ఉంగరం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# చెరుకుపల్లి గ్రామ అభివృది మెనిపోస్టో ప్రకటించిన మీసాల రామచంద్రయ్య

**సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా మీ ముందుకు**

**చెరుకుపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా:::ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి మీసాల రామచంద్రయ్య**

**మీసాల రామచంద్రయ్య బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**





డిండి డిసెంబర్ 12 వార్త మిర్రర్ ::::డిండి మండలం చెరుకుపల్లి గ్రామ పెద్దలకు, పుర ప్రముఖులకు, విద్యావేత్తలకు, అమ్మలు అక్కలు, అన్నలు తమ్ముళ్ళకు అందరికి నా నమస్కారాలు. నేను అనగా మీసాల రామచంద్రయ్య తండ్రి చెల్లయ్యను మన చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్తిగా పోటిచేస్తున్నాను. గతంలో నేను సర్పంచిగా పనిచేసినపుడు చేసిన అభివృద్ధి పనులు నేటికి మన కళ్ళముందు కనిపిస్తూ వాడుకలో వుంది అందరికి ఉపయోగపడుతున్నాయి. మరల నన్ను చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ గెలిపిస్తే ఈ క్రింది పనులు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.సీపీఐ బలపరిచిన కాంగ్రేస్ పార్టీ అధికారిక సర్పంచ్ అభ్యర్థి మీసాల రామచంద్రయ్య బ్యాట్ గుర్తుకు సీరియల్ నెం.(3) పై వేసి గెలిపించగలని వారు కోరారు.మేనిఫెస్టో అంశాలు::::::×సమస్యల పరిష్కారానికి ప్రతేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేస్తాను×ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందిస్తాను, పై చదువులకు వారికి కావల్సిన గైడెన్స్ అందిస్తూ మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తాం.× గ్రంథాలయం ఏర్పాటు అలాగే పోటి పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్ అందుబాటులో ఉంచుతాను.×యువతతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవగాహణ, క్రీడా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు.× యువతతో సంఘాలు ఏర్పరచి గ్రామాభివృద్ధిలో వారి సలహాలు సూచనల అమలుకు కృషి చేస్తాను.×ప్రజల మధ్య వివాదాలు పరిష్కారానికి గ్రామ పెద్దలు, అనుభవజ్ఞులతో కమిటి వేసి పోలీ శ్రీసు స్టేషన్ వరకు పంచాయతీలు పోకుండా చూస్తాను.× ఒక సేవకుడిగా ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు ఇప్పిస్తాను. రాబోయే రెండు విడతలలో మరిన్ని ఎక్కువ ఇండ్లు మంజూరి అయ్యేటట్లు కృషి చేస్తాను.× గ్రామంలో అవసరమైన చోట ఉచిత మరుగుదొడ్లు నిర్మాణం, ఇంకా పెండింగ్లో ఉన్న సిసి రోడ్డు పూర్తి చేస్తాను. ×వృద్ధులకు, వికాలాంగులకు, పేదల కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమాలు. ×అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాను.×రాజకీయాలకు అతీతంగా గొడవలు లేకుండా సాటి మనిషిగా, ఒక గ్రామ సేవకుడిగా అందుబాటులో ఉంటాను.× నేను ఈ ఎన్నికల్లో సంపాదించుకోవడానికి పోటీ చేయడం లేదు నిజంగా గ్రామానికి సేవ చేస్తే ఊరు ఏ విధంగా అభివృది చెందుతుందో నిరూపించడానికి పోటి చేస్తున్నాను.×గతంలో ఎమ్మెల్యే నెలకొల్పిన వాటర్ ప్లాంట్ ద్వారా ఉచిత నీటి పంపిణీ చేస్తాను.×కోతుల వలన గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. కోతుల బెడదను పూర్తిగా విముక్తి చేస్తాను.×ప్రతి 3 నెలలకు ఒకసారి యువత మరియు గ్రామ పెద్దలతో ప్రత్యేక మీటింగ్ నిర్వహించి గ్రామాభివృద్ధికి వారి విలువైన సూచనలు సలహాలు తీసుకుంటాను.ప్రజలందరూ మెచ్చెలా మీ అందరికి నచ్చేలా గ్రామ పాలన చేస్తానని భరోసా మీకుకల్పిస్తూ భాధ్యత కలిగిన పౌరునిగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే అవకాశం నాకు మరొకసారి ఇచ్చి నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఐదు సంవత్సరాల విలువ కలిగిన ఓటు నాకు వేసి గెలిపించండి అంటూ ఆయన కోరారు.

# తార్నాక డివిజన్ లో జాగృతి జనం బాట



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 12 :

హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా స్థానిక సమస్యలే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జనం బాట కార్యక్రమంలో భాగంగా మూడో రోజు సికింద్రాబాద్ నియోజక వర్గంలోని మాణిశ్వరీనగర్ బస్తీ, ఆర్టీసీ హాస్పిటల్, చంద్రబాబునాయుడు నగర్ బస్తీలల్లో కల్వకుంట్ల కవిత నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలును తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ఆమె ఎంతో ఒపికతో విని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామినిచ్చారు. ఈ ప్రభుత్వానికి పేదల పట్ల కనికరం లేదన్నారు.చంద్రబాబునాయుడు నగర్ లో పేదల ఇండ్లు శిథిలావస్టరు చేరుకున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.....కవితసికింద్రాబాద్ నియోజన వర్గంలో ఎన్నో ఏండ్లుగా స్థానిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చంద్రబాబు నగర్ బస్తీలో ఇండ్లపై కప్పులు ప్రజల మీదపడుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. ఈ బస్తీకి ఉస్మానియా యూనివర్సిటీకి తల్లి కొడుకు లాంటి బంధం ఉందని అలాంటి బందాన్ని జీఎహెచ్ఎంసీ వార్డుల విభజన పేరుతో ఎలా వేరు చేస్తారని ప్రశ్నించారు. బస్తీని ఒ యూతో విభజిస్తే ఉరికోమన్నారు. అనంతరం తార్నాక ఆర్టీసీ ఆసుపత్రి వద్ద యూనియన్ నాయకులతో ఆమె మాట్లాడారు. అనంతరం సీబీఎన్ నగర్ బస్తీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్ యాదవ్ తో ఆమె మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఇండ్ల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆలకుంట సరస్వతి, నాయకులు ఆలకుంట హరి, కూరేల్లి నాగరాజు గౌడ్, రాజేష్ వైష్ణవ్, వేముల మల్లేష్, సత్యనారాయణ, గంగపుత్ర, కళ్యాణ్, జగన్, , మహేందర్ ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలి...

### బిఆర్ ఎస్ వి నాయకులు గంగాదేవి శివ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 12 చౌటుప్పల్ మండలంలోని పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం బిఆర్ ఎస్ వి నాయకులు గంగాదేవి శివ పత్రిక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ ఎస్ వి నాయకులు స్థానిక ఎన్నికల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి అభ్యర్థులను గెలిపించే దిశగా బిఆర్ ఎస్ వి నాయకులు పాల్గొని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

## రిలయన్స్ రిటైల్ సీఈవోగా ఫ్లిప్‌కార్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్

ఫ్లిప్‌కార్ట్‌లో చీఫ్ ప్రొడక్ట్, టెక్నాలజీ ఆఫీసర్‌గా లోగడ పనిచేసిన జేయంద్రన్ వేణుగోపాల్‌ను రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) ప్రెసిడెంట్, సీఈవోగా నియమించుకుంది. ఆర్ఆర్‌వీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ, రిలయన్స్ రిటైల్ నాయకత్వ బృందంతో కలసి.. ముకేశ్ అంబానీ, మనోజ్ మోదీ మార్గదర్శకం కింద వేణుగోపాల్ పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది.ూాఎజవతీఅంవఎవత్‌రిటైల్, ఈకామర్స్, టెక్నాలజీ, బిజినెస్ ట్రాన్స్‌ఫార్మేషన్‌లో 25 ఏళ్ల అనుభవం ఉన్న వేణుగోపాల్.. రిటైల్ పోర్ట్‌ఫోలియోని బలోపేతం చేస్తారని, ఓమ్ని ఛానల్ (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) వృద్ధిని వేగవంతం చేస్తారని, రిలయన్స్ రిటైల్ వ్యాల్యూ చైన్ వ్యాప్తంగా సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను తీసుకొస్తారని భావిస్తున్నట్టు పేర్కొంది. మింత్రాను దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్, లైఫ్ స్టయిల్ ప్లాట్‌ఫామ్‌గా తీర్చిదిద్దడంలో వేణుగోపాల్ ముఖ్యపాత్ర పోషించారు.

## వడ్డీరేట్లు పావుశాతం తగ్గించిన ఎస్బీఐ




న్యూఢిల్లీ, డిసెంబర్ 12: బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. అన్నిరకాల రుణాలపై వడ్డీరేటును పావు శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. రిజర్వు బ్యాంక్ రెపోరేటును పావుశాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేటు(ఈబీఎల్ఆర్) 25 బేసిస్ పాయింట్లు కోత పెట్టనుండటంతో రుణాలపై వడ్డీరేటు 7.90 శాతానికి దిగిరానున్నది. తగ్గించిన వడ్డీరేట్లు ఈ నెల 15 నుంచి అమలులోకి రానున్నట్టు బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే బ్యాంక్ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని కూడా 5 బేసిస్ పాయింట్లు కోత విధించింది. దీంతో ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.75 శాతం నుంచి 8.70 శాతానికి దిగిరానున్నది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఈఎంఐ చెల్లింపులు మరింత తగ్గనున్నాయి.

## మెరిసిన మెటల్ షేర్లు.. రెండోరోజు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మెటల్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ మధ్య చర్చల తర్వాత భారత్-యూఎస్ వాణిజ్య చర్చలపై సెంటిమెంట్ బలపడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే 85,051.03 సెన్సెక్స్ పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 84,956.74 పాయింట్ల కనిష్టానికి తాకిన సెన్సెక్స్.. 85,320.82 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 449.52 పాయింట్లు లాభపడి.. 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది. టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. టాటా స్టీల్, రేమాండ్స్ లైఫ్, జుబిలియంట్ ఫూడ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, పీఐ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, పవర్ గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్ అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.18 శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.94 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.63 శాతం పెరిగింది. ఆ తర్వాత రియాల్టీ 1.53 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.46 శాతం, ఆయిల్, గ్యాస్ 1.11 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారత్‌లో వెండి ఫ్యూచర్స్ చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ.2లక్షల మార్క్‌ను దాటింది. ఈ ఏడాది వెండి దాదాపు 130శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా బలమైన డిమాండ్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు తదితర కారణాలతో వెండి ధర విపరీతంగా పెరిగింది.



## ప్రియం కానున్న బెంజ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్టు ప్రకటించింది. జనవరి నుంచి అన్ని రకాల వాహన ధరలను 2 శాతం వరకు సవరిస్తున్నట్టు వెల్లడించింది. యూరోతో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోవడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సివస్తున్నదని పేర్కొంది. ప్రస్తుతం రూపాయి-యూరో విలువ 100కి పడిపోయింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా అధికమడం కూడా ధరల పెంపునకు ప్రధాన కారణాలని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.